# సాహితీ రేఖలు



డా॥ వేదగిరి రాంబాబు

# సంపుటిలోని వ్యాసక్రమం


| | | |
|---|---|---|
| 1. | వందేళ్ళుగా సమాజాన్నంతటినీ పరామర్శిస్తున్న తెలుగు కథానిక | 7 |
| 2. | తెలుగు కథానిక–సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ ప్రభావం | 23 |
| 3. | కథానికతోనే మనం... మనతోనే కథానిక! | 32 |
| 4. | కథాకథనాల మేలుకలయికే మంచి కథానిక! | 37 |
| 5. | 'దిద్దుబాటు'తో గురజాడ 'దిద్దుబాటు' | 43 |
| 6. | మనకి మార్గదర్శకత్వం చేయడమే గురజాడ చేసిన తప్పా? | 46 |
| 7. | తెలుగు భాషపై గురజాడ ప్రభావం | 51 |
| 8. | గిడుగు పిడుగే! | 61 |
| 9. | గిడుగు–గురజాడ | 70 |
| 10. | గుంటూరుజిల్లా తొలితెలుగుకథానికా రచయిత! | 81 |
| 11. | తెలుగునాడి – శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి | 86 |
| 12. | తెలుగుభాష పట్ల అభిమానాన్ని పెంచే బాల సాహిత్యం | 96 |
| 13. | వెయ్యినొక్క నవలల రచయిత కొవ్వలి విశ్వరూపం | 98 |
| 14. | పాలగుమ్మి పద్మరాజుగారి కథానికా రచనా మెళుకువలు | 101 |
| 15. | సౌందర్యాన్వేషి బుచ్చిబాబు | 108 |
| 16. | బుచ్చిబాబు చిరంజీవి | 116 |
| 17. | పద్మరాజు – బుచ్చిబాబు | 119 |
| 18. | మన తెలుగు పత్రికలు | 124 |
| 20. | తెలుగులో బాలసాహిత్యం | 128 |
| 21. | పీడిత పక్షపాతి డా॥కేశవరెడ్డి | 133 |
| 22. | కథానికా ఘనాపాఠి భమిడిపాటి...! | 139 |
| 23. | కథానికల వాడ 'బలివాడ' | 142 |

# వందేళ్ళుగా సమాజాన్నంతటినీ పరామర్శిస్తున్న తెలుగు కథానిక

"మనిషి ఊహ ఎప్పుడు పుట్టిందో – కథా అప్పుడే పుట్టింది" అన్నారు డా॥ పోరంకి దక్షిణామూర్తి. "కథానిక–స్వరూప స్వభావాలు' అనే తమ సిద్ధాంత గ్రంథంలో.

ఊహనుండి వాస్తవం వైపు పయనిస్తూ – భావాలకి తగ్గ వాడుక భాషని స్వంతం చేసుకుని ప్రత్యేక శిల్పంతో ఆధునిక రూపాన్ని సంతరించుకుని సంపూర్ణ ప్రక్రియగా ఎదిగింది 'కథానిక'.

సమాజం అంటే మారే స్వభావం కలది. మారుతున్న సమాజంలో సమస్యలూ మారుతుంటాయి. వాటిని బట్టి మనిషి ప్రవర్తనా మారుతుంటుంది. విలువలూ మారుతుంటాయి. వాటి ప్రాధాన్యతా మారుతుంటుంది. ఒక్కో విషయాన్ని మనం ఉన్న స్థానాల్ని బట్టి భిన్నకోణాల్లో చూస్తుంటాం. ఈ భిన్నత్వంలో కూడా ఏకత్వం ఉంటుంది. ఈ కోణాల్ని, కారణాల్ని, ఫలితాల్ని, ప్రభావాల్ని చెప్పడంతో బాటు కొన్ని సమస్యలకి సొల్యూషన్‌లనూ సూచిస్తూ రకరకాల కథానికలు వచ్చాయి, వస్తున్నాయి.

మారే విలువలతో బాటు మారని శాశ్వత విలువలూ ఉన్నాయి. వాటిని వివరించే కథానికలూ ఉన్నాయి. అలాగే మారని విలువల నేపథ్యంలో మారుతున్న విలువల్ని చూపించే కథానికలూ వస్తున్నాయి.

మానవ ఉద్వేగాలు, ఉద్రేకాలు, బలహీనతలు, స్వార్థాల్ని చీల్చి చెండాడే కథానికలు వస్తున్నాయి.

కరువు కాటకాలు, ఉద్యమాల స్ఫూర్తితో ఎన్నో కథానికలు వచ్చాయి.

హాయిగా నవ్వుకోవడానికి, విజ్ఞానాన్ని పంచి పెట్టడానికి తోడ్పడే కథానికలు వచ్చాయి.

కేవలం కాలక్షేపం కథానికలూ వచ్చాయి. ఇంతెందుకు 'కథ్' అనే ధాతువుకు అర్థం 'చెప్పడం' చెప్పడానికి విషయాలున్నంత కాలం 'కథ' చిరంజీవి.

మొదట్లో కథా వస్తువు దేవుడి చుట్టూ తిరిగేది. తర్వాత రాజుల గురించి... జమీందార్ల గురించి... భాగ్యవంతుల గురించి.... తర్వాత మధ్యతరగతి జీవితాల గురించి అద్దంపట్టి; ఇప్పుడు అట్టడుగు వర్గాల వాళ్ళ జీవితాల్ని అనేక కోణాలలో చూపిస్తోంది. వస్తు వైవిధ్యంతో పాటు విస్తృతి పెరిగింది.

ఒకప్పుడు సాహిత్య సృష్టి కొందరి చేతుల్లోనే ఉంది. ఇప్పుడు సాహిత్యం ముఖ్యంగా కథానికా సాహిత్యం – అన్ని వాదాల వాళ్ళు, వర్గాల వాళ్ళు, ప్రాంతాల వాళ్ళు కూడా సృష్టిస్తున్నారు. తమ ప్రాంతాల, జీవితాలకు అద్దం పట్టడానికి కథానికా రచనని సాగిస్తున్నారు.

విషయ వైవిధ్యంతో బాటు భిన్న భిన్న మాండలికాలతో ఆవిర్భవిస్తున్న కథానికా సాహిత్యం వ్యావహారికి భాషతో బాటు వివిధ మాండలికాల్ని మన ముందుంచుతోంది. క్రమంగా అందరికీ, అన్నిమాండలికాల మీదా కూడా అవగాహనను పెంచుతోంది.

కథానికగాని మరే సాహిత్య ప్రక్రియ అయినా, ప్రసార యంత్రాంగమైనా ఎంత ఎక్కువ మందికి వీలైతే, అంత ఎక్కువ మందికి 'కమ్యూనికేట్' చేయాలనే వస్తున్నాయి.

ఈ కమ్యూనికేషన్ అనేది చలన ప్రక్రియ. ఒక చోట నుంచి మరొక చోటికి అలా ప్రవహిస్తూనే ఉంటుంది. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి అందుతూనే ఉంటుంది. అలా అందించడంతో అందరినీ అలరిస్తున్న సాహిత్య ప్రక్రియ జీవితంలోని విషయాలన్నింటిని అనుభవంతోనే తెలుసుకోనక్కర్లేదు. ఒకళ్ళ అనుభవాన్ని మరెందరికో అందిస్తున్న ప్రక్రియ కథానిక.

మన చుట్టుప్రక్కల ఎన్నో విషయాలు జరుగుతుంటాయి. వాటిని వార్తల ద్వారా వింటూనే ఉంటాం. మరి, ఈ సృజనాత్మక ప్రక్రియలెందుకు? వార్త జరిగిన విషయాన్ని జరిగినట్లు చెబుతుంది. కానీ ఆ విషయాన్ని కథానికగా మలచినప్పుడు పూర్వాపరాల్ని, మనస్తత్వ విశ్లేషణని చేస్తాడు రచయిత. అలా వార్తా వ్యాఖ్యలు, వ్యాసాలు విశ్లేషణలు విస్తున్నాయి కదా అని మీరనవచ్చు. విషయాన్ని విషయంలాగే కాకుండా అందరూ ఆసక్తితో చదివేటట్లు, ఆలోచింపజేసేట్టు, అవగాహనను పెంచేట్టు, అభ్యుదయ పథంలో నడిపేట్టు – అందమైన శిల్పంతో, సజీవ భాషలో సాక్షాత్కారిస్తోంది కథానిక.

నవలలా ఇది విస్తృతంగా ఉండదు. ఒకే ఒక అంశాన్ని గుండెల్లో గుచ్చుకునేట్లు చేయగలదు, విషయాన్ని ఏ కోణం నుంచి చూపించాలో ఆ కోణంలోనే చూపించేది శిల్పం. కవిత్వంలా భాషా పాండిత్య ప్రకర్షణకు ప్రయత్నించదు. మారుమూల ఓ కుగ్రామంలో మాట్లాడుకునే వ్యక్తి భాషలోనూ తన భావాన్ని ప్రకటించగలదు. సమాజంలోని అన్ని భాగాల్ని విడివిడిగా స్పృశించగలదు. కాదేది కథానిక కనర్హం.

కథానిక చదవడానికి పట్టే సమయం కన్నా అది పూర్తయిన తర్వాత ఆలోచింపజేసే సమయం ఎక్కువ.

ఎక్కువమందిని ప్రభావితం చేయడమే కాదు– ఎక్కువమంది జీవితాలకు అద్దం పట్టడం కథానిక లక్ష్యం, లక్షణం. అందుకే జీవితంలో సంక్లిష్టత పెరిగిన కొద్దీ కథానిక వస్తువులో వైవిధ్యం పెరుగుతోంది. వ్యవహారిక భాషోద్యమానికి స్ఫూర్తినిస్తూ ప్రారంభమైంది కథానిక.

తలుపు.... తలుపు.. అంటూ ఆధునిక తెలుగు కథానికా ద్వారాన్ని తెరిచేటట్లు చేయడమే కాకుండా – నాటి సామాజిక సమస్యని వస్తువుగా తీసుకోవడంతో బాటు పరిష్కారం ఇంట్లోనే ప్రారంభించాలనేది గురజాడ సూచించారు. భార్య ఇల్లువిడిచి వెళ్లకుండా, పోట్లాడకుండా భర్త బుద్ధితెచ్చుకుని చెంపలు వేసుకునేట్లు చేస్తుంది. మొదట గ్రాంధిక భాషలో రాసిన 'దిద్దుబాటు' ను తమని తాము దిద్దుబాటు చేసుకుని వ్యవహారిక భాష, పాత్రోచితమైన సంభాషణలతో చిత్రించారు. 'దేవుడు చేసిన మనుషుల్లారా' మనుషులు చేసిన దేవుళ్లారా! మీ పేరేమిటి?' కథలో హిందూమతంలో ఉన్న శైవ, వైష్ణవ విభాగాలలోని కందరి పోటాపోటీలు, దగాబుద్ధులు, కబ్జా కోరుతనం – సహజ నాటకీయతతో కళ్ళకు కట్టినట్లు తీర్చిదిద్దారు. అప్పట్లోనే రెండు మతాల సంఘర్షణ, వాటి దుష్ఫలితాలు గురజాడ వారు రాసిన మరో కథ 'మతము – విమతము' వస్తువు.

అడవిలో ఒంటరిగా ఉన్న వ్యక్తికి స్త్రీల గురించి, మరే చెడ్డ ఆలోచనలు రాకపోవచ్చు. అలా కాకుండా ఈ జనారణ్యంలో ఉంటున్నా చెడు తలంపు రాకుండా ఉంటే అతను ప్రాజ్ఞుడు అని చెప్పే కథానిక 'మెటిల్డా'.

1848లో 'హితవాది' పత్రికను ప్రారంభించాడు ఎడ్మండ్ షార్కె. ఆయన రచయితకూడా. అప్పటి భారతీయస్త్రీల స్థితిగతుల్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో కొన్ని ఆంగ్ల షార్ట్‌స్టోరీస్‌ని తెలుగులోకి అనువదించి, ప్రచురించారు. అలా తెలుగు

కథ వస్తుపరంగా ఆధునికతని సంతరించుకోవడం ప్రారంభించింది. అంతేకాదు, మరోవిషయం మనం గమనించాలి. కథ ఆధునికతని సంతరించుకోవడమే స్త్రీలకు మేలు చేయాలని! ఆ తర్వాత సమాజంలోని వివిధ కోణాల్ని వస్తువులుగా చేసుకుని రాయడం ప్రారంభించారు. వాళ్ళలో బండారు అచ్చమాంబ, సాంఖ్యాయన శర్మ లాంటివారున్నారు. భాషా పరంగా ఆధునికతని కథకి సంతరింపజేసినవారు గురాజాడ. గురజాడ తర్వాత పానుగంటి లక్ష్మీనరసింహం, రాయసం వేంకట శివుడు, సెట్టిలక్ష్మీనరసింహం, కొత్తపల్లి సూర్యారావు ఆంధ్ర పత్రిక ఉగాది సంచికల్లో 1910--1925 మధ్య కొన్ని కథానికల్ని రాశారు. ఇలా తెలుగు కథానిక పదిహేనేళ్ళు దాదాపు తప్పటడుగులు వేస్తూ వచ్చింది. "వ్యావహారికి భాషావాదాన్ని ప్రవేశపెట్టి లక్ష్యమును చెప్పినవారను గిడుగు రామ్మూర్తి గారు. ఆయన లక్ష్యమునకు, లక్షణములు చూపినవారు గురజాడ అప్పారావుగారు. సలక్షణమైన ఆధునిక కథలు ప్రధమంగా రాసినవారు వారే... కానీ ఆయన ప్రభావం ప్రధమంలో కథకులమీద పడలేదు అంటూ అక్షరాభిషేకం పీఠికలో గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు వ్రాశారు.

గురజాడ అప్పారావు గారు ఆధునిక తెలుగు కథానికకు శ్రీకారం చుడితే వస్తువులోను, భాషలోను పూర్తి తెలుగుతనాన్ని నింపి తెలుగు కథానికకు పరిపుష్టిని కలిగించిన వారు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. దాదాపు 75 చిన్న కథల్ని ఎంతో వస్తు వైవిధ్యంతో రాయడమే కాకుండా 'ప్రబుద్ధాంధ్ర' అనే పత్రిక ద్వారా ఎన్నో మంచి కథల్ని పాఠకులకు అందించి, ఎందరో కథా రచయితలకి చక్కటి ప్రోత్సాహాన్నందించారు శ్రీపాద.

వీరి చిన్న కథలలో బ్రాహ్మణాగ్రహారాలు, ఇల్లుపట్టిన విధవాడ పడుచులు, అగ్రహార బ్రాహ్మణ కుటుంబాల ఆచార వ్యవహారాలు, అందులోను గోదావరీ ప్రాంత బ్రాహ్మణ కుటుంబాల కష్టసుఖాలు మనకి కనిపిస్తాయి. ఇంకా రెడ్లు, పల్లెటూరి కాపులు, పట్నవాసంలో సుఖంగా జీవనాన్ని సాగించే వకీళ్ళ జీవితాలూ కూడా మనకి అక్కడక్కడ కథల్లో కనిపిస్తాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సంస్కరణాభిలాషి కావడంతో ఆయన కథలలో అప్పటి సాంఘిక దురాచారాలన్నిటి మీద ధ్వజమెత్తారు. బ్రాహ్మణ యువకులు ఉద్యోగాల కోసం దేబిరించడం మాని స్వతంత్ర వృత్తులైన వాణిద్యాదుల్ని చేపట్టాలని సూచించే కథలు రాశారు. హిందీ వ్యామోహాన్ని విడనాడాలని సూచించే కథలు రాశారు. 'రామలక్ష్మి", "కిందికా – పైకా", "మేనరికము తప్పులేదు"

# కథానికతోనే మనం...
# మనతోనే కథానిక!

సాహిత్యం పరమావధి సమాజ సంస్కరణే. అంతకుమించిన ప్రయోజనం సాహిత్యానికి లేదు. ఇందులో ఎవరికీ ఎటువంటి సందేహం ఉండదు. ఆ సాహిత్యంలో కూడా చిన్నవచన ప్రక్రియైన కథానికకు ప్రత్యేక స్థానముందన్నది కూడా నిర్వివాదాంశం. వచనం కాబట్టి అందరికీ అర్థమవుతుంది. కథానికాంశం కూడా మన చుట్టూ వున్న సామాజిక అంశాలే. మనం మాట్లాడుకుంటున్న భాషలోనే చెబుతుంది కథానిక. ఈ వేగయుగంలో సమయాన్నీ ఎక్కువ తీసుకోదు. చదవడానికి తక్కువసమయాన్నే తీసుకుంటుంది, క్లుప్తత– స్పష్టత దాని లక్షణం కాబట్టి. అంతేకాదు చదవడానికి పట్టే సమయం కన్నా చదివిన తర్వాత ఆలోచింపచేసే సమయం ఎక్కువ. మానసిక వికాసాన్ని కలిగిస్తుంది. హృదయ వైశాల్యాన్ని పెంచుతుంది.

మనం ఏ విషయాన్ని ఎందుకు చెబుతున్నామో, ఎవరికి చెబుతున్నామో తెలుసుకుని మరీ కథానికని ఎలా చెబుతామో – దాని లక్ష్యలక్షణాలు అలాగే తెలుసుకుని మరీ రాయాలి.

'రచయిత తన సృజనాత్మక శక్తితో రాసుకుపోతున్నా, రాస్తున్న ప్రక్రియ లక్ష్యలక్షణాలు తెలుసుకుని రాస్తే ఇంకా బాగా రాయగలడు' అన్నారు కొడవటిగంటి కుటుంబరావుగారు.

అంతేకాదు ఆ ప్రక్రియ పేరుకూడా తెలీకుండా రాయడం ఎంత సబబు? అన్నది నా ప్రశ్న. వందేళ్ళు వచ్చినా దాని పేరు పట్టించుకోకపోవడం భావ్యమా? కవిత్వం, కావ్యం, నవల, నాటకం, నాటిక అని పిలుస్తున్నట్లు కథానిక అని ఎందుకు పిలవరు. అన్నింట్లోనూ కథ ఉంది కదా. మరి దీనినే కథ అని ఎందుకు పిలుస్తున్నారు. ఆలోచించండి. ప్రాచీన కథకు ఆధునిక కథకు తేడా లేదా? 'కథ'కి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. 'కథానిక ఇటీవలే శతజయంతిని పూర్తిచేసుకుంది. కథ కల్పితం, కథానిక వాస్తవానికి దర్పణం. వాస్తవాల్ని వ్యాఖ్యానిస్తుంది కూడా! కథ వస్తువు,

కథానిక పరిపూర్ణ సాహిత్య ప్రక్రియ. కథ ముడివజ్రమైతే, కథానిక సానబెట్టిన వజ్రం. కథ – వస్తువు– బంకమట్టి లాంటిదైతే, దాని నుంచి వచ్చిన వివిధ కళాకృతులు లాంటివి వివిధ సాహిత్య ప్రక్రియలు.

1848 వరకు కథ, కల్పితమే! మనకి కనిపించనిదేవతల్ని వస్తువులుగా చేసుకుని, ఎక్కడో ఆకాశంలో సంచరించేది. ఎడ్తుండ్‌షార్కె 'హితవాది' అనే పత్రికను తెలుగులో ప్రారంభించారు. భారతీయ స్త్రీల స్థితిగతుల్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఆయన కొన్ని ఆంగ్ల షార్ట్‌స్టోరీస్‌ని తీసుకుని తెనిగించి హితవాదిలో ప్రచురించారు. అది కథ, ఆధునిక కథగా మారడానికి మొదటిమెట్టు.

అప్పటినుంచి కథ క్రమంగా నేలకి దిగడం ప్రారంభించింది. పరిణామ క్రమం ప్రారంభమైందన్న మాట! ఆ పరిణామ క్రమంలో సాంఖ్యాయన శర్మ, బండారు అచ్చమాంబ లాంటి వారి కృషి ఉంది. నేలకి దిగిన కథ నేలబారున సాగకుండా నలుమూలలా విస్తరించడం ప్రారంభించింది. ఆ క్రమంలో భాషని మార్చుకోవడానికి దాదాపు 62 సంవత్సరాలు పట్టింది. ఆమార్పు మనకి గురజాడవారి 'దిద్దుబాటు' దగ్గర స్పష్టంగా కనిపిస్తుంది. గురజాడ కూడ దిద్దుబాటుని ముందు సరళగ్రాంథికంలోనే రాశారు. కానీ తర్వాత తనని తాను దిద్దుబాటు చేసుకుని మాట్లాడే భాషలోకి తిరగరాసారు. అలాగే ఆంగ్లసాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసిన ఆయన ఆంగ్లంలో షార్ట్ స్టోరీ ఉన్నంత శక్తివంతంగా తెలుగులో కథ ఎందుకు లేదు అన్న విషయం మీద తీవ్రంగా ఆలోచించారు. ఈ విషయం ఆయన డైరీలు మనకి చెబుతాయి. అందుకే కథని ప్రత్యేక శిల్పంతో మలిచారు. క్లుప్తతతో బాటు ఏకాంశం, అలాగే ఉపోద్ఘాతాలు – వర్ణనలు లేకుండా సరాసరి కథలోకి వెళ్ళడం సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తడమే కాకుండా ఆలోచింపచేసే ముగింపు. అంతకు ముందొచ్చిన కథలకు ఆయన కథలు భిన్నంగా ఉన్నాయి. అలాగే ఆయన్ననుసరించి కథల్ని రాయడం ప్రారంభించారు కొందరు.

మధురాంతకం రాజారాం అంటారు 'కథానికకి ఇవి లక్షణాలని గురజాడ చెప్పలేదుకాని, లక్షణాలు అర్థమయ్యేలా దిద్దుబాటుని రాసారు' అని.

భారతి లాంటి సాహిత్య పత్రికలలో ఈ కొత్త, చిన్న వచన ప్రక్రియ లక్షణాలతోబాటు, ఆధునిక కథకు ఏమి పేరు పెట్టాలని చర్చలు ప్రారంభమయ్యాయి. 'కథిక' అని పిలుద్దామని దేవులపల్లి అప్పల నరసింహంగారంటే, 'కథానకము' అని

పిలుద్దామని వేటూరి ప్రభాకరశాస్త్రిగారన్నారు. కొందరు 'షార్ట్‌స్టోరీ' కి తెలుగుపదాలైన చిన్నకథ, హ్రస్వకథ అనే పేర్లతో పిలవడం ప్రారంభించారు. 'ఒకే ప్రక్రియకి ఇన్ని పేర్లెందుకు? అందరం కథానిక అనే పిలుద్దాం. అగ్ని పురాణంలో వచన రచనలు అయిదు రకాలన్నారు. ఆఖ్యాయిక, ఖండకథ, పరికథ, కథ, కథానిక అవి. వీటిలో కథానిక లక్షణాలు, ఆధునికకథ లక్షణాలు ఒకటిగా ఉన్నాయి కాబట్టి ఆ పేరుతోనే పిలుద్దా'మని ఆధునిక కథకు కథానికని నామకరణం చేశారు ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు.

అలా మన ప్రాచీన సాహిత్యంలోనూ కథ, కథానిక వేరుగా ఉన్నాయి. ఆంగ్లంలో కూడా స్టోరీ, షార్ట్‌స్టోరి అన్నారు. అనిక అంటే 'చిన్న' అని అర్థం. కథానికంటే చిన్నకథే!

చరిత్ర ఎందుకు చెప్పుకోవలసి వస్తోందంటే గతం తెలిస్తేనే వర్తమానంలో, భవిష్యత్తుకీ ఉపయోగపడేట్లు సాహిత్యాన్ని మలచుకోగలం. కథానిక ఎంత గొప్పగా ఉంటే సమాజానికీ అంత ఉపయోగంగా ఉంటుంది. ఆ ప్రక్రియలో కృషి చేస్తున్న రచయితలకీ గౌరవముంటుంది. అందుకని అన్నింటికన్నా ముందు ప్రతీ ఒక్క కథానికా రచయితా ఈ విషయాలన్నింటినీ ఆలోచించాలన్నది నా కోరిక.

సమాజం ఒక మహాసముద్రం. ఈ సముద్రంలో అన్ని విషయాలూ, అందరూ అనుభవించి తెలుసుకోలేరు. అందుకని ఈ వైవిధ్యాన్ని అందరికీ చెప్పడంతోబాటు – ఎవరిని, ఏ ప్రాంతాన్ని ఎలా చూడాలో చెప్పడానికి కథానికలు తోడ్పడతాయి. కథానికలతో $360^0$లలో సమాజాన్ని చూపించినప్పుడే ఈ ఫలితాన్ని సాధించగలం. అందుకే ఏ వాదం, ఏ ప్రాంతం, ఏ కులం కథానికలు తీసుకున్న అది ఒక కోణం మాత్రమే! అన్ని కోణాలూ కలిస్తేనే $360^0$. అందుకనే అన్నిరకాల కథానికలూ సమాజానికి అవసరం. కథానికలు మనసుని ఆలోచింపచేస్తాయి. హృదయ వైశాల్యాన్ని పెంచుతాయి. నాలుగు కోణాలలో ఆలోచించేటట్టు చేస్తాయి.

కథానిక చదివిన వాళ్ళకి లబ్ది కలిగించడం తర్వాతి విషయం, రాసినవాళ్ళు తెలుసుకుని ముందు లబ్ది పొందుతారు.

భావాన్ని సరిగ్గా వ్యక్తీకరించడానికి భాష తోడ్పడుతుంది. కొన్నిరకాల పదాల్ని సభ్యసమాజంలో వాడడం మంచిదికాదు. అందుకని ఆ భావం వచ్చేట్టు చెప్పగలగాలి. భావాలలో సంకరం ఎలా ఉండకూడదో, భాషలో కూడా అలాగే సంకరముండకూడదు.

పత్రికలలోనే కథానిక పుట్టింది, పెరిగింది, రకరకాల ప్రయోగాలు జరుపుకుంది. బహుశా చిన్న ప్రక్రియ కావడం వల్లనేనేమో పత్రిక ఆసరా కావలసి వచ్చింది. రచయితలు కాని వాళ్ళు రచయితలైనప్పుడు, సంపాదకులు కాని వారు సంపాదకులైనప్పుడు కొన్ని అవాంఛనీయ ధోరణులు తప్పవు. వీటిని పాఠకులు, రచయితలు కలిసి ఎదుర్కోవాలి. 'సంపాదకుల్ని' ప్రోత్సహించకూడదు. రచయిత తన కథానికల ప్రచురణ కోసం సంపాదకుల చుట్టూ తిరగకూడదు. మంచి కథానికలు రాయడమే తమ ధ్యేయంగా రాసి పంపాలి. కథానికల్లో ప్రయోగాలు ప్రయోగంకోసం కాక, ప్రయోజనం కోసం చేయాలి. పాలగుమ్మి పద్మరాజుగారన్నట్లు "కథానికకు పరిమితులతోబాటు ఉండాల్సిన సమాజంలోని ప్రతిఘటన భిన్న కోణాలలో కనిపిస్తుంది. ఆ భిన్నత్వాన్నిరచయితకాచి, వడబోసి నిగ్గుతేల్చాలి. చదివిన అందరికీ ఒకే అనుభూతి కలిగేలా రాయాలి. శిల్పం ముఖ్యం. అది లోపిస్తే కథాకథనం దెబ్బతింటుంది. మంచి కథానికలని, ఇంటి దగ్గర నుంచి రాసి పంపడంతో నిరుత్సాహం చెందిన అనుభవజ్ఞులైన రచయితలు రాయడం మానుకుంటున్నారు. అసలు పాఠకులు ప్రతిఘటిస్తేనే పత్రికల ధోరణి మారేది. పాఠకులను తమ రచనలతో ఉన్నతంగా ఆలోచింపజేసే బదులు పాఠకులేవేవో కోరుకుంటున్నారనే భావనతో కొన్ని పత్రికలు దిగజారుడుతనాన్ని ప్రదర్శిస్తున్నాయి. సంపాదకుడు, ప్రచురణకర్త వేరుగావున్న సందర్భాలలో మరికొన్ని అవాంచనీయ ధోరణులు, నిబద్ధత అనేది అందరిలో ఉండాలి.

అసలు తెలుగు కథానికకు కావలసిన విమర్శే తెలుగులో లేదు. ఇంకా విపులవిమర్శేమిటి? ఓ మహానుభావుడన్నట్లు 'చీకటిలో కూడా సృజనాత్మక రచయిత తన దారి తాను తీసుకోగలడు. విమర్శకుడు అతని వెంటే బ్యాటరీలైట్ వేసుకుని వెళ్తూ, రచయిత ఏ దారిలో వెళ్తున్నాడో గమనించి అవసరమైన సలహాలనివ్వగలగాలి' ఇలా రచయితలనే కాదు, పూర్తి ప్రక్రియా ధోరణుల్ని, పూర్తి సాహిత్య ధోరణిని పసిగట్టి చెడు ధోరణుల్ని మార్చగల విమర్శకులవసరం నేటి తెలుగు కథానికకెంతో ఉంది. చరిత్రకారుడికి, విమర్శకుడికి సంయమనం ఉండాలి. ఇష్టాయిష్టాలుండకూడదు.

కథా సంకలనాలు ఎన్ని ఎక్కువ వస్తే అంతమంది ఎవరి అభిరుచిని బట్టి వాళ్ళు తేవచ్చు. అందులో తప్పులేదు. కాకపోతే ఇవే సంవత్సరంలో వచ్చిన గొప్ప కథానికలనకూడదు. మేము మెచ్చిన కథానికలనవచ్చు.

# పాలగుమ్మి పద్మరాజుగారి కథానికా రచనా మెళుకువలు

'ఫలానా మనిషి, ఫలానా సందర్భంలో ఎందుకలా ప్రవర్తించాడు?' అనే ప్రశ్నకి సమాధానంగానే కాల్పనిక సారస్వతమంతా పుట్టిందని నా నమ్మకం. నాకు వాస్తవికత్వం మీద మోజులేదు. సహజత్వం మీద ఎంతో మోజుంది. ఒక వ్యక్తిని కొన్ని విచిత్రమైన సంఘటనలలో పెట్టి అతడి నడవడిని చిత్రిస్తూ, అందులో సహజత్వాన్ని సాధించడం కళ. చదివిన తర్వాత అది సహజంగా ఉందని మాత్రమే అనిపిస్తే అందులో వైశిష్ట్యం లేదని నా నమ్మకం. ఎంత చిత్రంగా ఉంది. ఇది కూడా సహజమే సుమా అనిపించాలి, అంటారు పాలగుమ్మి పద్మరాజుగారు.

ఆధునిక కథ–కథానిక గురజాడవారి చేతుల్లో యవ్వనంతో పుట్టింది. ఆ తర్వాత దాదాపు పదిహేనేళ్ళపాటు బాల్యానికి లోనై తప్పటడుగులు వేసింది' అన్నారు పద్మరాజు. మొదటి నుంచీ ఆయన రచనలను మాట్లాడే భాషలోనే రాశారు. చుట్టూవున్న వ్యక్తుల్ని, సంఘటనలనే కథానికా వస్తువుగా తీసుకున్నారు. కథానికకి పరిమితేకాదు, పరిపూర్ణత ఉండాలని భావించారు. ఆయన అభిప్రాయంలో–

ఉత్తమ కథానికకు మొట్టమొదట ఉండాల్సింది శిల్పం. రెండోది వాస్తవికత. మూడోది జీవిత సత్యానికి సంబంధించిన ప్రయోజనం.

ఆయన కథానికారచనలోని మెళుకువల గురించి మాట్లాడుకుందాం...

ఈనాడు కథానికకు వున్న ప్రజాదరణ ఇంక ఏ సాహిత్య శాఖకూ లేదు. ఈ ఒక్క విషయమే సాహిత్యంలో కథానికకున్న ప్రాముఖ్యాన్ని నిరూపిస్తుంది అంటారు. కథానికలతోబాటు నవలలు, వ్యాసాలు, కవిత్వం, రేడియో నాటకాలు, స్టేజ్ నాటకాలు, సినిమాలకు విస్తృతంగా రచనలు చేసిన పాలగుమ్మి ఇన్ని ప్రక్రియలలో రచనలు చేసినా ఆయనకు ఇష్టమైన ప్రక్రియ–కథానిక–ఏ సాహిత్య శాఖకూ లేని వినియోగ

వైశాల్యము కథానికకున్నదంటారు. చక్కని కావ్యాన్ని కథానికగా చెప్పొచ్చు. ఒక చిన్న భావనను కథానికలో చూపించవచ్చు. విషయాన్ని బట్టి రచనా విధానం మారుతుంది. కథానిక చిన్నదిగానే ఉండాలి, ఆయన కథానికలన్నీ చిన్నవే!

కథానిక చివరివాక్యం చదివేసరికి, దానిని ఎక్కడ మొదలుపెట్టారో కూడా చటుక్కున జ్ఞాపకం రావాలి. చెప్పదలచుకున్న విషయం ఎంత నిజమైనా, ఎంత వాస్తవమైనా–కథానికలో శిల్పం కనిపించకపోతే కథనం కుంటువడుతుంది. నా ఉద్దేశంలో అనేకమంది రచయితలు శిల్పాన్ని పోగొట్టుకునేది జీవితంలో తాము గమనించిన కొన్ని విషయాల్ని తీసుకుని, వాటికి బలాత్కారంగా తమ ప్రయోజనాన్ని జోడించడమే!–అన్నది కూడా ఆయన అభిప్రాయం.

వస్తువు నెలా తీసుకోవాలో ఆయన చాలా సున్నితంగా, సూటిగా చెప్పారు. జీవితంలోని ప్రతి సంఘటనా చూసేవార్ని బట్టి వేరు వేరు అంతరార్థాలలో కనిపిస్తుంది. ఈ వైవిధ్యాన్ని కథాకారుడు–కాచి, వడబోసి, నిగ్గుతేల్చాలి. ఏ దృక్పథం నుంచి చూసినా ఆ సంఘటన, వివిధ మనస్తత్వాలుగల వారికీ ఒకే అనుభూతినివ్వగలగాలి. ఇందులో 'కళ' అనే దాని విశాల ప్రయోజనమూ ఇమిడి ఉండాలి. విషయాన్ని సూటిగా, సూక్ష్మంగా చెప్పగలగాలి. కథానికలలో ప్రకృతిని పాత్రలకనువుగా ఉపయోగించుకోగలగాలి. అంటే ప్రకృతిని అవసరమైనంత మేర ఓ పాత్రగా వాడుకోవాలి. 'గాలివాన, పడవప్రయాణం' అందుకు ఉదాహరణలు. కథానికలో కథని ఏ పాత్రద్వారా చెప్పాలో కూడా కథకుడికి తెలియాలి. ఆయన కథానికలన్నీ ఈ విషయాన్ని మనకు చెబుతాయి.

రచన ఎప్పుడూజీవితం నుంచి రావాలే గాని, సిద్ధాంతాల నుంచి–ఊహల నుంచి వచ్చే అవకాశం లేదు. ఒకవైపు కొన్ని సిద్ధాంతాలున్నాయి. మరొకవైపు అనుభవం ఉంది. కానీ ఈ రెండింటిని సమన్వయించుకునే శక్తి రచయితకుండడం లేదు. దానికి ప్రధాన కారణమేమిటంటే రచయితకుండే సానుభూతితో ఆ రైతు కూలీల జీవితంలోని సత్యాన్ని గ్రహించే శక్తి కూడా లేకపోవడం! ఈ రైతు కూలీ పొద్దస్తమానం చెమటోడుస్తున్నాడని విచారిస్తాడు. ఎవరో ఒకరు చెమటోడ్చకుండా పొలాలు పండవనేది గ్రహించాలి. ఈ రకం సానుభూతి, సిద్ధాంతాలూ మంచి రచనలు చేయడానికి పనికిరావు. తాను రచించే విషయాన్ని గురించి అనుభవంతో బాటు, ఆ అనుభవం వెనుక ఉండే జీవిత సత్యాన్ని తెలుసుకునే శక్తికూడా ఉండాలి.

ఇలాంటి ఖచ్చితమైన అభిప్రాయాలతోనే ఆయన 'కూలిజనం' లాంటి గొప్ప కథానికలు రాశారు.

పద్మరాజుగారి కళకు-ఆయన జన్మించిన తిరుపతిపురం గ్రామం ప్రాచీన ఔన్నత్యానికి, ధర్మానికి ప్రతీకగా కనిపిస్తే; ఆ తర్వాత ఆయనున్న పెదనాన్నగారి గ్రామం మారుతున్న దేశకాలమాన పరిస్థితుల్లో చైతన్యంతో ముందుకు పోయేదానిలా రాయకుదురు కనిపించింది. స్వాతంత్ర్యోద్యమంలోనూ, హరిజనోద్యమంలోనూ, ఇతర సాంఘికోద్యమాలలోనూ పాల్గొనే అనేకమంది కార్యకర్తలు - పెదనాన్నగార్ని కలవడానికి రాయకుదురు వస్తుండేవారు. వాళ్ళలో ఉద్యమాలలో చేరి పైకి రాదల్చుకునే వాళ్ళు, కాంగ్రెస్ బురఖా తగిలించుకున్న భూస్వాములు-వ్యాపారస్థులు, ముందు వెనుకా ఆలోచించకుండా సర్వం పోగొట్టుకున్న ఆదర్శవాదులు, పరిస్థితుల్ని స్వంతంగా మలచుకున్న అవకాశవాదులూ, దూకమంటే నిప్పులోకి దూకే ఆవేశపరులూ-అందర్నీ చిన్నప్పుడే చూసిన పద్మరాజుగారు అప్పట్లో తెలీకుండానే కథానికా రచనకి తగిన సామగ్రిని సమకూర్చుకున్నారు.

తిరుపతిపురం నుంచి అత్తిలికి నల్లరేగడి నేలలో వర్షంలో జారుకుంటూ, పడకుండా జాగ్రత్తగా వెళ్తూ-ఆ నేలని, నేలమీద ఆధారపడ్డ వాళ్ళనీ కూడా జాగ్రత్తగా గమనించి అంత చిన్నతనంలోనే తమ మస్తిష్కంలో పదిలపరుచుకున్నారు. పద్దాలు, పుల్లి, దర్జీ వెంకటేశ్వర్లులాంటి చిన్నప్పుడు ఆయనకు తెలిసిన తిరుపతిపురం మనుషులు ఆయన కథానికల్లో మనకి కనిపిస్తారు. వయసుతో బాటు పాత జ్ఞాపకాలూ ఆయన మనసులో పెరిగాయి. అందుకే ఆయన రచనలు వాస్తవాలు. ఆయన కథానికలు పాతజ్ఞాపకాలకి కొత్త ఆలోచనల్తో చిత్రిక పట్టగా ఆవిర్భవించినవి!

చిన్నప్పుడు వాళ్ళ నాన్నగారు రాజమండ్రి వీరేశలింగం హైస్కూలులో ఉపాధ్యాయులుగా పనిచేస్తుండేవారు. అక్కడ నుంచి శలవుల్లో తాతగారింటికి పడవమీద వచ్చే వారు. రాజమండ్రిలో మధ్యాహ్నం పడవ ఎక్కేవాళ్ళట. గోదావరి దాటి విజ్జేశ్వరం చేరుకునే సరికి సాయంకాలమయ్యేది. విజ్జేశ్వరం లాకుల్ని చూసేసరికి పద్మరాజుగారికి భయం వేసేది. లాకు దాటి నిడదవోలు కాలవలో రాత్రంగా ప్రయాణం. ఎక్కువ భాగం రాత్రిలోనే గడిచినా, ఆ పడవ ప్రయాణాలన్నీ స్ఫుటంగా ఆయన మనసులో నిలిచిపోయాయి! 'పడవ ప్రయాణం' రాయడానికి అవే ముడిపదార్థాలు!

'నేను నిత్యం మసిలే మధ్యతరగతి సమాజానికి కాస్తదూరంగా నా మనసు ఒంటరితనంతో, దిగులుకాని దిగులుతో నిండిపోయిన అసందిగ్ధమైన సంధ్యాసమయంలో, ఒక పడవమీద చిత్తప్రవృత్తులతో-రంగు, రుచితో నాకు దర్శనమిచ్చిన స్త్రీ, పురుషుల కథని పాత అనుభవాల సహకారంతో పడవ ప్రయాణం రాశాను' అంటారు.

శ్రీరామచంద్రుడు వంటి ఉత్తమోత్తముని ఆరాధించే సీతకన్నా-క్రౌర్యం, పొగరు, అలక్ష్యం మూర్తీభవించిన ఒక మగవాణ్ణి-మరొక వ్యక్తికి ఎప్పుడూ లొంగి ఉండనివాణ్ణి, తన వాడుకాడని రూఢీగా తెలిసినవాణ్ణి- మనసారా వాంఛిస్తూ, ఆరాధిస్తూ-అతనికోసం అవమానం, మసకగా హింసకూడా భరించగలిగిన స్త్రీమూర్తి ఎంతో గొప్పదనిపించింది నాకా వయసులో. అందుకే అందీ అందకుండా జారిపోతున్న చీకటి రాత్రితో సమంగా ఆ మూర్తిని గురించి రాశాను-అన్నారు.

ఈ కథానికనే ఆంగ్లంలో రాసి 'ఆన్ ది బోట్' అనే పేరుతో ఇలస్ట్రేటెడ్ వీక్లీకి పంపారు. ప్రచురితమైంది. పోలెండ్‌లో వున్న భారతీయ రాయబారిని ఓ అంతర్జాతీయ ప్రచురణ సంస్థ, భారతీయ గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబించే 13 కథానికలతో ఒక సంకలనాన్ని తెమ్మంది. దాంట్లో పద్మరాజుగారి 'ఆన్ ది బోట్' (పడవ ప్రయాణం) ఒక్కటే తెలుగు కథానిక. ఇలా 'పడవ ప్రయాణం'తోనూ అంతర్జాతీయ స్థాయికెదిగారాయన.

పద్మరాజుగారిలో సృజనాత్మక రచయితే కాదు, మంచి విమర్శకుడు ఉన్నాడు. అందుకే ఆ తర్వాత కాలంలో ఆయన పడవప్రయాణం గురించి మాట్లాడుతూ- ఓ చెయ్యి తిరిగిన కథకుడు చేయని తప్పుచేశానన్నారు. రంగి పట్ల సానుభూతితో కథానికలో 'నేను' 'పడవ దిగేప్పుడు' 'నేను' ఆ ఎత్తు నుంచి కిందకి పడిపోయాను. కథకుడి నన్న సంగతి మరచిపోయి మధ్యతరగతి మనిషిలా ఆమె మీద నా ఆధిక్యం రుజువుచేసుకోవడానికి ఇచ్చిందా రూపాయి. ఆమె మూర్తికి రూపాయి విలువ కట్టినట్లయింది. ఇప్పుడు నేను రాయదల్చుకుంటే ఆ రూపంలో ఆ భాషలో రాయలేనని అన్నారు.

ఇక్కడ మరో విషయం కూడా మనం గమనించాలి. ఆయన తన కథానికల్ని కొన్నింటిని ఆంగ్లంలో రాయడంవల్ల దేశవ్యాపితంగా రచయితగా పేరు తెచ్చుకున్నారు. ఆయన ఆంగ్లంలోకి రాయడమంటే అనువాదంకాదు, ఆ విషయాన్ని మనసులో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sahiti+Rekhalu**

* * *